# లవ్ స్టోరీ

ఫోన్ మోగుతూ వుంది. నాకు విసుగ్గా అనిపించింది. ఉదయం నుంచి బిజినెస్ ఫైల్స్ చూసి అప్పటికే తల భారంగా వుంది. వచ్చే ఫోన్‌కాల్స్ రిసీవ్ చేసుకోవడంలో చిరాకుగా వుంది. అందుకే విసురుగా రిసీవర్ తీసుకుని "హలో" అన్నాను. హలో 28519? స్త్రీ కంఠం. కొందరి గొంతు ఫోన్‌లో చాలా తియ్యగా వుంటుంది. ఆమె కంఠం నన్నెంతో ఆకర్షించింది. నా చిరాకు క్షణంలో మాయమయింది.

"సారీ రాంగ్ నంబర్" చెప్పాను. అవతలివైపు డిస్‌కనెక్ట్ అయింది. నేను రిసీవర్ పెట్టేసి చెయిర్‌లో వెనక్కు వాలాను. అర నిముషంపాటు రిలాక్స్ అయ్యాక తిరిగి మరో ఫైల్‌లో తల దూరుస్తుండగా మళ్ళీ ఫోన్ మోగింది. యథాలాపంగా అందుకుని "హలో" అన్నాను. మళ్ళీ ఆ తియ్యని స్వరమే నన్ను ప్రశ్నించింది. '28519' అండీ? "సారీ! ఇది 28510"

"సారీ సర్! 28519 కోసం ట్రై చేస్తుంటే మీ నంబర్ వస్తోంది. మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాననుకుంటాను" తియ్యగా చెప్పిందామె.

"నో నో ఇట్స్ ప్లెజర్" అని ఆగి తర్వాత అన్నాను- "డయలింగ్ మిస్టేక్ కాదు. బహుశా వైర్స్ టచ్ అయి వుంటాయి. పోనీ ఒక పని చేస్తాను. నేను నా ఫోన్ రిసీవర్ తీసి పక్కన పెట్టేస్తాను. నా ఫోన్ ఎంగేజ్ అవుతుంది కాబట్టి ఈసారి మీరు కోరిన నంబర్ మీకు దొరకవచ్చు."




–'రోమియో'

''మీకు ఇబ్బందేమో!'' బాధగా అందామె.

''నోనో మీకు సహాయం చేయడం నాకెంతో ఆనందంగా వుంది. మీరిక కావలసిన నంబర్ ప్రయత్నించుకోండి'' నా ఫోన్ రిసీవర్ తీసి పక్కన పడేశాను. రెండు నిముషాల తర్వాత రిసీవర్ తీసుకొని 'హలో' అంటే ఆమే పలికింది. ''హలోసార్! నేను మాట్లాడటం అయిపోయింది. మీరిక మీ రిసీవర్ క్రెడిల్ చేయవచ్చు''

''అలాగే'' అన్నాను రిసీవర్ హుక్ చేయబోతూ.

పే'థాంక్యూ'' చెప్పిందామె.

''ఫర్వాలేదు లేండి''

ఇద్దరి మధ్య కొద్ది క్షణాల నిశ్శబ్దం. వాట్ సర్ మీరింకా లైన్ కట్ చేయలేదేం? అడిగిందామె.

''ఏమీ లేదు'' తడబడ్డాను నేను. క్షణం ఆగాక మెల్లగా అడిగాను ''మీ అందమైన పేరు తెలుసుకోవచ్చా?'' అవతలివైపు కొద్దిక్షణాలు మౌనం.

తర్వాత చెప్పిందామె ''నా పేరు లత!''

''స్వీట్‌నేమ్! ఏమి అనుకోకపోతే ఇంకొక్క మాట చెప్పండి. ''మీ పేరులాగే మీ కంఠం కూడా చాలా తియ్యగా వుంది'' సన్నగా నవ్విన సవ్వడి వినిపించింది. బైదిబై ''మళ్ళీ ఎప్పుడు ఫోన్ చేస్తారు? ప్రశ్నించాను.''

ఇలాగే ఎప్పుడో నవ్వి ఫోన్ పెట్టేసిందామె.

కొన్ని పరిచయాలు మనిషిని విపరీతంగా ప్రభావితం చేస్తాయి. లత పరిచయం నన్ను చాలా ఉత్సాహంగా వుండేలా చేసింది. పక్కరోజు నుంచి లత ఫోన్ కోసం ఎదురుచూడడం మొదలయింది. ఆమె తియ్యని కంఠం మరోసారి వినాలని ఆమెతో కాసేపు మాట్లాడాలనీ నా మనసు ఆరాటపడసాగింది. కాని ఆమెకు ఫోన్ చెయ్యాలన్నా తన ఫోన్ నంబర్ నాకు తెలియదు. అందుకే ఆమె ఫోన్‌కోసం ఆతృతతో ఎదురు చూడసాగాను. రెండురోజుల తర్వాత లత నుంచి ఫోన్ వచ్చింది. ''హలో'' సర్! ఎలా వున్నారూ?

మీ గొంతు వినాలనీ తహతహలాడిపోతున్నాను. టక్కున అనేశాను అన్న తర్వాత నాకే ఆశ్చర్యం వేసింది. అలా ఎలా అనగలిగానా అని ఆమె ఏమి మాట్లాడలేదు. క్షణంలో నేనే తేరుకున్నాను. నా మాటలకు నాకే సిగ్గేసింది. సారీ చెప్పాను.

''ఇట్సాల్‌రైట్'' అందామె.

''మీ మనసు బాధపెట్టినట్టున్నాను'' అపాలజిటిక్‌గా అన్నాను.

నోనో! అలాంటిదేమీ లేదులెండి... కాకపోతే, ఎంతయినా మీ మగవారంతా ఇంతేనేమో ననిపిస్తుంది. కొద్దిగా దగ్గరగా వస్తే అతి చనువు తీసుకుంటారు''

ఆ మాటకు నాకు చాలా బాధ కలిగింది. ''నేనలాంటి వాడిని కాను వాస్తవంగానే మీ ఫోన్ కోసం అలా ఆత్రతతో ఎదురు చూస్తుండడంతో అప్రయత్నంగానే అలా అనేశాను.''

ఈసారి ఆమె గొంతులో కొద్దిగ ఉత్సాహం తొంగిచూసింది. ''నా ఫోన్ కోసం ఎందుకు ఎదురుచూడడం'' ప్రశ్నించిందామె.

''ఎందుకంటే... ఎందుకంటే'' ఏం చెప్పాలో నాకు తోచలేదు.

ఆమెకు ఏం అర్థమయిందో నాకు తెలియదు సన్నగా నవ్వింది.

కొద్దిసేపు ఇద్దరం మాట్లాడలేదు. చివరికి ఆ నిశ్శబ్దాన్ని ఛేధించాను. ''మీరేం చేస్తుంటారు?'' ఎమ్మెస్సీ చదువుతున్నాను. అన్నట్లు మీరు? మీరు వినే వుంటారు? హవెన్ స్పాట్ అని దాని మేనేజింగ్ డైరెక్టర్‌ని నేను. నా పేరు విశ్వనాథ్. ''అయ్యబాబోయ్! అంత పెద్ద సంస్థకు అధిపతితోనా నేనిప్పుడు మాట్లాడేది? ఆమె గొంతులో విస్మయం.

నాకు కొద్దిపాటి గర్వం, ఆనందం రెండూ కలిగాయి. నవ్వి ఊరుకున్నాను. ''ఆల్‌రైట్! ఫోన్ పెట్టేస్తున్నాను.'' మరికాసేపు మాట్లాడకూడదు? అర్థించాను. ''ఈరోజుకు ఇంతే'' చెప్పి నవ్వింది. 'పోనీ మళ్ళీ ఎప్పుడు ఫోన్ చెస్తారో చెప్పండి. ''చెప్పాగా! ఎప్పుడో... ఇలాగే'' ''మీ ఫోన్ కోసం. ఆతృతతో ఎదురుచూస్తుంటాను. లైన్ కట్ అయింది. ఎదురుచూపు అన్నది అంతకుమునుపు నేనెరుగను తొలిసారిగా నా జీవితంలో ఎదురుచూపులోని ఆనందాన్ని అనుభవించసాగాను. ఫోన్ రింగయితే, అది లత నుంచే అని ఆతృతగా అందుకునే వాడిని ఆమె కాకపోతే నిరాశపడేవాడిని. లత అప్పుడప్పుడు ఫోన్ చేసేది. గొంతు వినగానే ఆకాశాన్ని అందుకున్నంత అనందం కలిగేది. ఆమె నాకు ఎన్నో కబుర్లు చెప్పేది. మేమిద్దరం ఎంతో చనువుగా మాట్లాడుకునేవాళ్ళం. ఒకరి ఇష్టాలు మరొకరం తెలుసుకునేవాళ్ళం. ఏవేవో చర్చించుకునేవాళ్ళం. పబ్లిక్ గార్డెన్‌లో ప్రేమికులు గంటల తరబడి ఎలా స్వీట్ నథింగ్స్ చెప్పుకుంటారో అలా మేమిద్దరం కాలం మర్చిపోయి ఫోన్‌లోమాట్లాడుకునేవాళ్ళం.

అయితే ఏనాడు మేమిద్దరం హద్దులు దాటేందుకు ప్రయత్నించలేదు. మా మనసులలో వుండే కోరిక ఎవయినా మంచి స్నేహితుల్లా మసలుకునేవాళ్లం.

అప్పటికీ నేనే ఒకసారి 'లతగారు' నాకు ... నాకు మిమ్మల్ని చూడాలని వుంది.

అందమైన స్నేహానికి రూపంతో పనిలేదు. మనం దగ్గరగా నిలబడి మాట్లాడుకోవడంకన్నా ఇలా వుండి మాట్లాడుకోవడం వలననే మరింత స్వచ్ఛంగా నిర్మోహమాటంగా వుండగలుగుతున్నాం. ఏమంటారు విశ్వనాథ్‌గారూ! అన్నది లత.

నేనేం బదులు పలకగలను! మరోసారి ఆమె నుంచి వారం రోజులు ఫోన్ రాకపోయేసరికి నాకు విపరీతమైన ఆందోళన కలిగింది. ఆమెకు ఏం జరిగిందోనని నా మనసు ఆత్రతపడిపోయింది. ఆ తర్వాత ఆమె నుంచి ఫోన్ రాగానే ఆత్రతగా ''ఇన్నిరోజులూ ఏమయిపోయారు? అంటూ ప్రశ్నించాను. ''అనుకోని ప్రయాణం పడింది. ఫోన్‌చేసి వెళ్లాలనుకున్నా వీలుకాలేదు'' చెప్పిందామె. పోనీ వెళ్లాకయినా అక్కడినుంచి ఫోన్ చెయొచ్చుకదా! కోపంగా అన్నాను.

''నేను వెళ్లింది మారుమూల పల్లెకు విశ్వనాథ్‌గారు! ట్రంకాల్ చేసేందుకు కూడా ఆ ఊళ్లో ఫోన్ లేదు. నేనక్కడ వున్నానేకాని నా మనసంతా మీ గురించే ఆలోచిస్తోంది ... మీరెంత కంగారుపడుతున్నారోన్న భావంతోనే ఊరి నుంచి రాగానే మీకు ఫోన్ చేస్తున్నాను.'' నా కోపం చప్పున తగ్గిపోయింది.

అలా మేమిద్దరం ఒకరినొకరు చూసుకోకుండా ఒకరి వివరాలు ఒకరు పూర్తిగా తెలుసుకోకుండానే చాలాకాలం వుండిపోయాం. ఈ మధ్యకాలంలో నేను తెలుసుకున్నదేమిటంటే లతను నేను



ప్రేమిస్తున్నానని. అయితే ఈ లోపు మరోవైపు నుంచి ప్రమాదం వచ్చిపడింది నాకు. నాన్నగారు నాకో సంబంధం తీసుకువచ్చారు. భాస్కరరావు మన నగరంలోకెల్లా పెద్ద ఇండస్ట్రియలిస్ట్. ఆయనగారి కూతురు హేమ ఆక్స్‌ఫర్డ్‌లో చదువుకొని ఈమధ్యే ఇండియా వచ్చింది. భాస్కరరావు నాకు మంచి స్నేహితుడు మేమిద్దరం వియ్యంకులం కావాలనుకుంటున్నాము. నేను నాన్నగారితో నిర్మొహమాటంగా చెప్పాను. క్షమించాలి. నేను మరొక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయినే పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను. నా మాటకు నాన్న సీరియస్ అయ్యారు. నేను చెపుతున్న గొప్ప సంబంధాన్ని కాదని ఎవరో అనామకురాలిని చేసుకుంటావా?" అన్నాడు. "లత మరీ అంత అనామకురాలేం కాదు. కాసింత స్టేటస్ వున్నట్టుగానే వుంది. చాలా తెలివైన అమ్మాయని మాత్రం చెప్పగలను" ఎవరా అమ్మాయి అడిగారయన. పూర్తి వివరాలు తెలియదు అంటూ లతతో నాకున్న పరిచయం గురించి ఆయనకు పూర్తిగా వివరించాను.

అంతా విన్నాక ఆయన నన్ను అమాయకుడిలా చూశాడు "అంటే ముక్కూ ముఖం తెలియకుండా ఫోన్‌లో పరిచయం ఆయన అమ్మాయినే పెళ్ళి చేసుకుంటావన్నమాట." ముక్కూ మొహంకన్నా మనసులోని భావాలు ముఖ్యం ఆమె భావాలు, తెలివి నాకు నచ్చాయి. కాబట్టి ఆమెనే పెళ్లాడాలనుకుంటున్నాను" నాన్న కోపంగా నా ఎదుటి నుంచి వెళ్లిపోయాడు. నేను ఆఫీసుకు వెళ్ళిపోయాను.

కుర్చీలో కూర్చున్న అయిదు నిమిషాల తర్వాత ఫోన్ మ్రోగింది. రిసీవర్ అందుకుంటే అవతలివైపు లత "హలో విశ్వనాథ్‌గారూ! కంగ్రాచ్యులేషన్స్" "ఎందుకు" అది చెప్పబోయే ముందు ఒక్క విషయం చెప్పండి. ఈరోజు మీ డాడీ పేరున్న ఇండస్ట్రియలిస్ట్ కూతుర్ని పెళ్లాడమని అడిగితే మీరెందుకు కాదన్నారు."

అదిరిపడ్డాను. ఉదయం నాన్నగారితో 'నేను మాట్లాడిన మాటలు ఇంతలోనే లతకెలా తెలిశాయి! అదే అడిగాను అమితాశ్చర్యంగా! లత కిలకిలా నవ్వింది. నాకు లీలగా ఏదో తోచింది. అది చెప్పబోయేముందు నేను అడిగిన ప్రశ్నకు అన్నాను కదా!

నేను చెప్పాను "నేనొక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయి భావాలు ఆలోచనలు నాకు నచ్చాయి. ధనవంతురాలయినంత మాత్రాననే మనకు తెలియని అమ్మాయిని పెళ్లాడి ఆ భావాలతో కలవలేక ఆమె ఆలోచనలు అర్థం చేసుకొని, వచ్చిన భావాలను మెచ్చుకుంటూ జీవితాన్ని సాఫీగా గడపడమే నాకిష్టం. నాకు మీ భావాలు ఆలోచనలూ నచ్చాయి. మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలన్న కోరికతోనే నాన్నగారి అభిప్రాయాన్ని కాదన్నాను... చెప్పండి. నేను నేనంటే మీకిష్టమేనా?" లత అన్నది మీరంటే నాకు చాలా ఇష్టం. కాని నన్ను ప్రేమించిన అబ్బాయి నన్ను అర్థంచేసుకోవాలని నేను... తనచే ప్రేమించబడాలని నేను ఇన్నిరోజుల నుండి మీకు ఫోన్ చేస్తున్నాను."

"ఇంతకీ ఉదయం నాన్నగారితో మాట్లాడిన విషయం మీకెలా తెలిసాయి" ఆఖరి అనుమానం అడిగాను.

మా డాడీ పేరు భాస్కరరావు. మీ నాన్నగురించి, మీ గురించి డాడీ ఎన్నోసార్లు చెప్పారు. అప్పటి నుంచి మీ మీద అంటూ సిగ్గుపడింది.

నా పూర్తిపేరు హేమలత. నేను నవ్వాను. తెరలు తెరలుగా నవ్వాను. నా నవ్వు విని లత కూడా నవ్వసాగింది.

నవ్వాపాక చెప్పింది. ప్రేమించి పెళ్లాడాలన్న కోరికతోనే ఇలా చేసాను. అతి తొందరలోనే మా పెద్దవారు మా ఇద్దరి పెళ్లి చేశారు. ఆరోజు చూసాను పెళ్ళి పందిట్లో లతని చూడగానే నా కళ్ళ ముందున్న మబ్బుతెరలా నా మనస్సు విడిపోసాగింది. ఆకాశంలో నుంచి దేవతా ప్రత్యక్షమైనట్లయింది. నా కళ్ళని నేనే నమ్మలేకపోయాను. ఇది కళా నిజమా అన్నట్టు ఆ శోభనం గదిలో చూసాను.

◆

ప్రముఖ చిత్రకారుడు కరుణాకర్ బొమ్మలతో

# వెన్నెలకాంతి వసంతసేన

తదుపరి సీరియల్

